# ధర్మం–స్వార్థం

— ఎ. వి. ఆర్. కె. ప్రసాద్.

బస్సు స్టాండులో నిలబడ్డాడు మూర్తి ఎండ తీక్షణంగా ఉంది షోడా సార్ ! పిడచ కట్టిన నాలుక మామూలుస్థితికొచ్చి ప్రాణానికి కాస్త హాయి అనిపించింది. ఎన్నోవస్తున్నాయ్. ఎంతసేపటికి మూర్తి పోయేబస్సు మటుకు రావటంలేదు. విసుగొచ్చింది. కాఫీ తాగి సిగరెట్ ముట్టించాడు "బాబ్బాబూ ఒక్కపైసా ధర్మంచెయ్యండి. ఒక్కపైసా బాబయ్యా ఒక్క పేగుల్ని కప్పలేక వోడిపోయావంటూ బాహాటంగా చెప్తున్న మాసిన చినిగిన చొక్కా. విధి చేతిలో ఘోరపరాజయం పొందిన తన మొండికాలుకి ఆసరాగా ఓ కర్ర. తన జీవనోపాధి ఇదేనన్నట్టు సొట్టలు పడిన ఓ అల్యూమినియం గిన్నె. ఇదీ వాడి ఆకారం. మూర్తి హృదయం మంచులా ద్రవించింది. కాయకష్టం చేసుకోలేడు వీడు పాపం. "బాబూ పైసా" అక్కడే నిలబడ్డాడు వాడు. మూర్తి ఓ మూడుపైసల బిళ్ళని వాడి అల్యూమినియం గిన్నెలో పడేశాడు. కృతజ్ఞతతో నిండిన వాడిచూపులతో మూర్తి శరీరం పులకించింది పది నిమిషాల తర్వాత— అప్పుడే రెండు రౌండులు పూర్తిచేసి మూర్తి దగ్గరకొచ్చి "బాబూ పైసా అనబోయి ఆగిపోయాడు, ఇందాక మూర్తిని ధర్మదాత కింద ఊహించుకొని కాబోలు. మూర్తికూడ అలాగే పెట్టాడు ఫోజు.

బస్సొచ్చింది. జనంతోసుకుంటున్నారు. మూర్తి బ్రహ్మచారి. లగేజ్ లేదు. సిగరెట్‌ను అదిమిపెట్టి స్టైలుగాముందెక్కి కిటికీ దగ్గర సీటు ఎంచుకుని మరీకూర్చున్నాడు బస్సు నిండింది కండక్టర్ ఇంక లాభంలేదు దిగండి అంటున్నాసరే వినకుండా ఎక్కుతున్నారు. నీకు ఏదో ముట్టచెప్పుకుంటాంలే అన్నట్టున్నాయ్ వాళ్ళ చూపులు మూర్తి టికట్ తీసుకున్నాడు. బస్సులోని ధర్మాత్ముల్ని పరీక్షించాలనేమో ముష్టి వాడక్కడికికూడా సిద్ధం అయాడు. "బాబూ ఒక్కపైసా ధర్మం చెయ్యండి. ఒక్కపైసాబాబయ్యా" "అందరూ పెద్దనోట్లుఇస్తే ఎలాగ చిల్లరలేదు" మూర్తికి ముందుసీట్లో కూర్చున్న బట్టతలాయన జేబులు తడుముకున్నాడు. "బాబూ పైసా వుంటే ఎయ్యండి ఆశగా చూశాడు బట్టతలకేసి చిల్లర లేదంటే నీకు పైస లెక్కణ్ణించొస్తాయిరా ! విసుక్కున్నాడు బట్టతల. బాబూ నాకాడుంది సిల్లర వాడి ముఖం వికసించింది. చిల్లరలేకపోతే దిగాల్సొస్తుంది, మార్చుకొస్తాం అంటున్నాడెవడో మార్చుకొచ్చిందాకా బస్సు ఆగుతుంది నీకోసం. దిగుముందు కండక్టర్‌కి కోపం ఆగలేదు, వెనకాలబస్సొస్తుందిదిగమంటేమీక్కాదు! ఏంచేస్తాం అన్నట్టుగా దిగారు కొంతమంది లంచం ఇచ్చుకోలేనివాళ్ళు. బట్టతలాయన్కి చెమట్లు పోశాయ్ ఏవనుకున్నాడో ఏమోగాని

"ఒరేయ్ ఇలారారా" అని కేకేశాడు. ఇంక లాభం లేదని తిరగ ముఖం పట్టిన ముష్టివాణ్ణి చూసి. చిల్లర వుందా! అని ప్రశ్నించాడు. ఉంది బాబయ్యా! బాబు ధర్మాత్ముడు! అంటూ చిల్లర లెక్కపెట్టసాగాడు, తొంభై పైసలుంది బాబయ్యా ఇలాఇయ్యి రూపాయినోటిస్తాను, బట్టతల కళ్ళలో వాడిమీద కోపం. మొఖంలో పులుముకొన్న ఉదారత కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయ్ వాడు (ముష్టివాడు) రూపాయినోటెలావుంటుందో మరిచిపోయాడు ఈ మధ్యకాలంలో నోటు చూడలేదు బట్టతల కండక్టరువద్ద కసిగా టికట్ తీసుకున్నాడు రైట్ బస్సు స్టార్టు అయింది. స్లోగా నడుస్తోంది సొట్టకాలు రొప్పుతూ కింద పడ్డాడు అల్యూమినియం గిన్నె కర్రకాలు, సొట్టకాలు కిందపడ్డాయ్ నువ్వులేందే మేమెందుకీ ప్రపంచములో అన్నట్టు బట్టతలకి బలే సంతోషంగా ఉంది వెధవ పోయాడుపీడ విరగడైంది. పదిపైసలు అప్పనంగా కావాలా! తనకి తొంభై పైసలు లాభం! బస్సు దిగింతర్వాత టిఫిన్ చెయ్యొచ్చు బాబయ్యా నా రూపాయనోటు కడుపు నిండని కర్రకాలి కన్నీరు కాలువై ప్రవహించింది అరటిపళ్ళు అమ్ముకొనే నారిగాడు పరుగెత్తి బస్సు ఆపాడు. బట్టతల గుర్రుగా చూచింది అప్పటికే మూర్తి, ఇంకాకొంతమంది పాసింజర్లు ఇదంతా చూడ్డం మూలాన బావుండదని అయిష్టంగానే రూపాయ చేతిలో పడేశాడు మావా! ఠి రూపాయి నోటిదిగో రొప్పుతున్నాడు నానీ గాడు ఒరేయ్ నారిగా లగెత్తుకెళ్ళి నాకట్టం నాకిచ్చావు అందులో ఓ పదిపైసలు బీడీలు కొనుక్కో వద్దు మావా! ఎంతో కష్టంచేసి సంపాయించావ్ నీకట్టం నాకెందుకు? అంటూ వెళ్ళిపోయాడు సొట్టకాలు. వాడికేసి ఓసారి కృతజ్ఞతా పూర్వకంగాచూసి నెమ్మదిగా నెట్టుకుంటూ రూపాయనోటు తృప్తిగా చేత్తో పరిశీలిస్తూటీ దుకాణం వైపుకి దారితీశాడు,